నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు

- జెడ్పీ ఛైర్‌పర్సన్ పిరియా విజయ
- కవిటిలో గడప గడపకూ మన ప్రభుత్వం



లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న జెడ్పీ ఛైర్‌పర్సన్ పిరియా విజయ, సాయిరాజ్ తదితరులు

కవిటి: వైఎస్సార్‌సీపీ హయాంలో రాష్ట్రంలోని అర్హులందరికీ నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని జెడ్పీ ఛైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. మండలంలోని కవిటి-2 సచివాలయం పరిధి 8, 9 వార్డుల పరిధిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి గత మూడున్నరేళ్లుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఎవరికైనా అర్హతలు ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడంలో సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. స్థానికులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో సీడాప్ ఛైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, కంచిలి ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ ఎన్ని అశోక్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు పూడి లక్ష్మణరావు, దుక్క లోకేశ్వరరెడ్డి, స్థానిక ఎంపీటీసీలు ఎ.హేమలత, పి.నీలాచలం, బెందాళం శ్రీరాంప్రసాద్, వైఎస్సార్‌సీపీ నేతలు దుద్ది ధర్మారావు, దుర్యోధన, కోళ్ల తులసీ, పినింటి జయరావు, నూతలపాటి బాబూరావు, వై.నీలయ్య, ఎంపీడీవో పి.సూర్యనారాయణ, పంచాయతీ ఈవో జి.వీరభద్రస్వామి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

అభివృద్ధి పనులకు భూమిపూజ



పనులకు భూమిపూజ చేస్తున్న దృశ్యం

మందస: మండలంలోని రాంపురం పంచాయతీ పెద్దబిడిమి, తిమ్మలబిడిమి గ్రామాల్లో అభివృద్ధి పనులకు బుధవారం భూమి చేశారు. ఎంపీపీ డొక్కరి దానయ్య, జెడ్పీటీసీ సవర చంద్రమ్మ, సర్పంచ్ పొట్టి ధర్మారావు పెద్దబిడిమిలో రూ.7 లక్షలు, తిమ్మలబిడిమిలో రూ.4.50 లక్షలతో డ్రెయిన్ నిర్మాణ పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సీర ప్రసాద్, కొర్నాని ఆదినారాయణ, పీఏసీఎస్ ఛైర్మన్ సాగ్ర ఢిల్లేశ్వరరావు, వైహెచ్‌యూబీ సభ్యుడు బత్తిని లక్ష్మణ్, మాజీ సర్పంచ్ కొమర వాసు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హరికృష్ణ, రత్నాల భీమారావు, ఇరోతు కృష్ణారావు, తెప్పల గున్నయ్య, పులారి తవిటయ్య తదితరులు పాల్గొన్నారు.

వేగవంతంగా నిర్మాణ పనులు



అవగాహన కల్పిస్తున్న మల్లేశ్వరరావు

ఇచ్ఛాపురం: వైఎస్సార్, జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేసేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని ఆర్పీలకు సోషల్ డవలప్‌మెంట్ స్పెషలిస్టు హౌసింగ్ అధికారి సీహెచ్ మల్లేశ్వరరావు సూచించారు. పట్టణంలోని మెప్మా కార్యాలయంలో ఆర్పీలు, వలంటీర్లు, సచివాలయ సిబ్బందితో ప్రత్యేక సమావేశం బుధవారం నిర్వహించారు. జగనన్న కాలనీలకు అవసరమైన అన్నిరకాల మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. లబ్ధిదారులంతా పనులు మొదలుపెట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు.

శాస్త్రోక్తంగా హనుమాన్ దర్శనం



హనుమంతునికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

ఇచ్ఛాపురం: పట్టణంలోని కోదండరామ స్వామి ఆలయంలో హనుమాన్ దర్శనం కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. త్రేతా యుగంలో హనుమంతునికి ఇచ్చిన వరం ఆధారంగా కలియుగంలో శ్రీరామ హనుమత్ దర్శనం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ మేరకు ముక్కనుమ పర్వదినం పురస్కరించుకొని మంగళవారం రాత్రి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

‘సీఆర్పీలు హాజరవ్వాలి’



మాట్లాడుతున్న ఎంఈవో అప్పారావు

ఇచ్ఛాపురం రూరల్: సంక్రాంతి సెలవులు అనంతరం గురువారం నుంచి పాఠశాలలు తెరుచుకోనున్న నేపథ్యంలో సీఆర్పీలు తమ క్లస్టర్ వారీగా పాఠశాలలకు హాజరవ్వాలని ఎంఈవో కురమాన అప్పారావు సూచించారు. స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో సీఆర్పీలతో సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. నూతన మెనూ అమలు తీరును పర్యవేక్షించాలని సూచించారు.

లైసెన్స్ లేకుంటే చర్యలు తప్పవు



వాహన తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది

కవిటి: వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా లైసెన్స్‌లు కలిగి ఉండాలని, లేకుంటే చర్యలు తప్పవని ఎస్‌ఐ కె.రాము హెచ్చరించారు. మండలంలోని ఎస్‌కేఈ రోడ్డులో నిబంధనలకు విరుద్ధంగా రాకపోకలు సాగిస్తున్న పలువురు వాహనదారులకు ఫైన్ విధించారు. ప్రయాణాలు చేసేవారు విధిగా హెల్మెట్ ధరించాలని, రోడ్డు నిబంధనలు పాటించాలని సూచించారు.

ఐకమత్యానికి ప్రతీక పండగలు



బహుమతులు అందజేస్తున్న కమిటీ సభ్యులు

వజ్రపుకొత్తూరు రూరల్: గ్రామస్తులంతా కలిసి జరుపుకునే పండగలు ఐకమత్యానికి ప్రతీకగా నిలుస్తాయని సర్పంచ్ గూడ గిరిజ అన్నారు. సంక్రాంతి సందర్భంగా గత నాలుగు రోజులుగా గరుడభద్ర గ్రామంలో షైనింగ్ స్టార్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడల్లో విజేతలకు బుధవారం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తరతరాలుగా జరుపుకుంటున్న పండగలను నిర్వహిస్తూ తెలుగు సంస్కృతి, సాంప్రదాయలను భవితారాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గూడ ఈశ్వరరావు, యువజన సంఘం అధ్యక్షుడు చెళ్లూరి పాపారావు, క్రీడా నిర్వహణ కమిటీ అధ్యక్షుడు నిఖిల్, ధనరాజు, తాతయ్య, మాధవరావు, టి.అప్పలస్వామి, వై.పోతయ్య, రాజేష్, వల్లభరావు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

పథకాలపై మహిళలకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఏపీఎం ప్రసాదరావు

మందస: మండలంలోని ఉద్దాన ప్రాంతమైన సరియాపల్లిలో సెర్ప్ ఏపీఎం గొడబ ప్రసాదరావు ఆధ్వర్యంలో స్వయంశక్తి సంఘాల సభ్యులకు సంక్షేమ పథకాలపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. అర్హులైన మహిళలు వీవోఏ ద్వారా కానీ, మండల మహిళా సమాఖ్య ద్వారా కానీ చిరు వ్యాపారానికి దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అనంతరం వైఎస్సార్ ఆసరా, జగనన్న తోడు, వైఎస్సార్ కల్యాణ మస్తు, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ సున్నావడ్డీ పథకాలపై అవగాహన కల్పించారు. సర్పంచ్ బత్తిని వెంకటరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు వీరాస్వామి, వీవోఏ భీమారావు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ



వృద్ధాశ్రమానికి నిత్యావసర సరుకులు అందజేస్తున్న యువకులు

కాశీబుగ్గ: గోవిందపురం పంచాయతీ గూనాల పాడు గ్రామానికి చెందిన యువకులు పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి కోసంగిపురం కూడలి వద్ద ఉన్నటువంటి వృద్ధాశ్రమానికి నిత్యావసర సరుకులు, బియ్యం బుధవారం అందించారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడి సంక్రాంతి సెలవులకు సొంతూరు వచ్చిన సందర్భంగా ఏదైనా మంచిపని చేయాలనే తలంపుతో ముందుకొచ్చారు. కార్యక్రమంలో గూనాలపాడు యువకులు చెన్నంశెట్టి కలిరావు, ధనరాజు, విఘ్నేష్, కూర్మారావు, నాగేష్, చిరంజీవి, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

అభాగ్యునికి ఆశ్రయం



అభాగ్యుడుని ఆశ్రమానికి అప్పగిస్తున్న హెచ్‌సీ ఢిల్లీశ్వరరావు

కాశీబుగ్గ: సంక్రాంతికి ముందు ఒక అభాగ్యుడిని ఇచ్ఛాపురం ఆర్టీసీ కాంప్లెక్స్‌లో గుర్తు తెలియని వ్యక్తులు విడిచిపెట్టడంతో పోలీసులు ఆదరించారు. ఇచ్ఛాపురం సర్కిల్ పోలీసుస్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ఢిల్లీశ్వరరావు తెలిపిన వివరాల మేరకు ఈనెల 11వ తేదీన గుర్తు తెలియని వ్యక్తులు అభాగ్యుడిని ఇచ్ఛాపురం కాంప్లెక్సులో విడిచిపెట్టారు. అతడిని బీట్‌లో ఉన్నటువంటి హోంగార్డులు, పీసీలు గుర్తించి పోలీసుస్టేషన్‌కు తీసుకొచ్చారు. దీనస్థితిలో ఉన్నటువంటి ఆయన మాటలు కూడా చెప్పలేకపోవడంతో ప్రభుత్వ సామాజిక ఆస్పత్రిలో వైద్యసేవలు అందించి వారం రోజులు పాటు సపర్యలు చేశారు. అనంతరం బుధవారం పలాసలో ఉన్నటువంటి లలితీ చారిటబుల్ ట్రస్టుకు చెందిన అనాథ శరణాలయానికి తరలించి, ఆశ్రమ యజమాని సువ్వారి చిన్నికృష్ణకు అప్పగించారు. ఆంధ్రా-ఒడిషా సరిహద్దుల్లో ఉన్నవారు ఇతడిని గుర్తిస్తే ఆశ్రమాన్ని సంప్రదించాలని కోరారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ



మృతుని కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎంపీపీ దేవదాస్‌రెడ్డి

కంచిలి: మండలంలోని జె.శాసనాం పంచాయతీ పరిధిలో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి బుధవారం పరామర్శించారు. ఆయనతో పాటు మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, ఆర్‌బీకే అధ్యక్షుడు లడ్డుకేశవపాత్రో, పీఏసీఎస్ అధ్యక్షుడు రామదాసు, గోకర్ణపురం ఎంపీటీసీ సభ్యుడు దుర్గాసి మాధవరావు, వైస్ సర్పంచ్ కుమారస్వామి తదితరులు ఉన్నారు.

గడప గడపకూ మన ప్రభుత్వం నేడు

టెక్కలి: నందిగాం మండలం పెద్దతామరాపల్లి గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్సీ కార్యాలయ వర్గాలు బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు జరగనున్న కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు హాజరవ్వాలని కోరారు.

విజేతలకు బహుమతులు అందజేత



విజేతలతో యూనిటీ ఫౌండేషన్ సభ్యులు

వజ్రపుకొత్తూరు రూరల్: సంక్రాంతి సందర్భంగా బాతుపురం-పెదవంక యూనిటీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబర్చిన మహిళలకు బుధవారం రాత్రి బహుమతులు అందజేశారు. జంట గ్రామాలకు చెందిన మహిళలు పోటీలో పాల్గొన్నారు. విజేతలకు నగదు బహుమతితో పాటు ట్రోఫీలను అందజేశారు. కార్యక్రమంలో యూనిటీ ఫౌండేషన్ సభ్యులు ఉన్నారు.

వలంటీర్‌కు అభినందనలు



ఈకేవైసీ వివరాలను సేకరిస్తున్న వలంటీర్ గాయత్రి

కంచిలి: బొగాబెణి పంచాయతీకి చెందిన కుమ్మరి గణేష్ అనే వ్యక్తి అనారోగ్యం కారణంగా జిల్లా కేంద్రం సమీపంలోని రాగోలు జెమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతడికి ఆరోగ్యశ్రీ కార్డు లేకపోవడంతో ఈకేవైసీ వివరాలను కుమ్మరిపేట గ్రామానికి చెందిన వలంటీర్ గాయత్రి బెహరా జెమ్స్ ఆస్పత్రికి బుధవారం వెళ్లి సేకరించింది. వలంటీర్ కృషిని స్థానిక సర్పంచ్ గణప సింహాచలంతో పాటు పలువురు అభినందిస్తున్నారు.

అ‘పూర్వ’ కలయిక



కోటబొమ్మాళి: తిలారు హైస్కూల్‌లో కలిసిన పూర్వ విద్యార్థులు



కాశీబుగ్గ: పూర్వ విద్యార్థులతో అప్పటి ఉపాధ్యాయులు

కాశీబుగ్గ: పలాస మండలం టెక్కలిపట్నం ఎస్ఎఫ్ఎస్ క్రిస్టియన్ పాఠశాలలో 2002లో పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు 20 ఏళ్ల తర్వాత పాఠశాలలో బుధవారం ఆత్మీయ సమ్మేళనంలో కలిశారు. వివిధ రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులంతా నాటి ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. అనంతరం పలువురికి అన్నదానం చేశారు. మిత్రులంతా ఎవరికి ఎటువంటి ఆపద వచ్చినా సాయం చేసుకోవాలని తీర్మానించారు.

కోటబొమ్మాళి: మండలంలోని తిలారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997లో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు పాఠశాలలో బుధవారం కలిశారు. వీరంతా రోజంతా సందడి చేస్తూ పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. వృత్తిరీత్యా ఎక్కడున్నా కష్టకాలంలో మిత్రులకు తోడ్పాటునివ్వాలని నిర్ణయించుకున్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం గొద్దు తాతారావు, తత్రస్వామిబాబు తదితరులు పాల్గొన్నారు.

‘ధాన్యం కొనుగోళ్ల లక్ష్యాలు పూర్తి చేయాలి’



అధికారులతో సమీక్షిస్తున్న ఎంపీపీ నిమ్మన దాస్

సోంపేట: ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి రైతు భరోసా కేంద్రాలకు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు బాధ్యతతో ధాన్యం రవాణా ఆలస్యం లేకుండా చూడాలన్నారు. రైతులు ఇబ్బంది పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పౌర సరఫరాల ఉప తహసీల్దార్ కూర్మారావుకు సూచించారు. ఇప్పటి వరకు 23 రైతు భరోసా కేంద్రాల ద్వారా 5,172 టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. వీటిలో దాదాపు సగం మందికి చెల్లింపులు సైతం పూర్తి చేసినట్లు వెల్లడించారు. సమావేశంలో తహసీల్దార్ రమేష్‌కుమార్, మండల వ్యవసాయాధికారి బి.నరసింహమూర్తి, సీఎస్‌డీటీ కూర్మారావు, పీఏసీఎస్ సీఈవో నారాయణరావు, ఆర్బ్స్ సీఈవో ప్రియాంక, కర్రి సత్యం తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జిల నియామకం



వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌తో టెక్కలి నియోజకవర్గ గ్రామ సచివాలయ కన్వీనర్ల ఇన్‌చార్జిలు

టెక్కలి: నియోజకవర్గంలోని గ్రామ సచివాలయాల కన్వీనర్లకు ఇన్‌చార్జిలను నియమించారు. ఈ మేరకు వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాసు ఆదేశాలు జారీ చేసినట్లు ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ కార్యాలయం నుంచి బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. టెక్కలి మండలానికి శిగిలిపల్లి మోహన్, సంతబొమ్మాళి మండలానికి మోడి భాస్కర్‌రెడ్డి, నందిగాం మండలానికి జడ్యాడ జయరాం, కోటబొమ్మాళి మండలానికి గెడ్డవలస నాగభూషణ్‌రావులను నియమించినట్లు పేర్కొన్నారు. వీరంతా ఆయా మండలాల పరిధిలో గ్రామ సచివాలయాల కన్వీనర్లకు ఇన్‌చార్జిలుగా వ్యవహరిస్తూ ప్రభుత్వ పథకాలపై మరింత విస్తృతంగా ప్రచారం చేస్తారని వెల్లడించారు.

‘గ్రంథాలయాలను వినియోగించుకోవాలి’



కృష్ణారావును సన్మానిస్తున్న యూవీవీ ప్రతినిధులు

పలాస: గ్రంథాలయాలను విద్యార్థులు వినియోగించుకోవాలని ఉద్దానం ప్రాంత విద్యాభివృద్ధి వేదిక(యూవీవీ) గౌరవ సలహాదారుడు ఎక్సైజ్ సీఐ (హైదరాబాద్) దున్న రామకృష్ణ అన్నారు. మండలంలోని పెద్ద నీలావతిలో నిర్మించిన ప్రజా గ్రంథాలయాన్ని బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అతనికి యూవీవీ ప్రతినిధులు సన్మానం చేశారు. అతనితో పాటు మాకన్నపల్లి గ్రామానికి చెందిన జుత్తు పురుషోత్తం, మల్లేన జీవనరావులను సత్కరించారు. గ్రంథాలయానికి ఒక కంప్యూటర్‌ను రామకృష్ణ బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయ అభివృద్ధి కోసం తన వంతు సాయం అందజేస్తానన్నారు. కార్యక్రమంలో యూవీవీ అధ్యక్షుడు ఇసాకోటి జోగారావు, ప్రధాన కార్యదర్శి బి.చిన్నారావు, గౌరవ అధ్యక్షుడు బి.ఓంకార్, రెయ్యి కృష్ణారావు, కుత్తుం ప్రకాశరావు, తెప్పల వాసుదేవరావు, కుత్తుం సుధాకర్, జినగ సీతారామ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ దువ్వాడ పరామర్శ



హేమసుందరరాజు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ



సోంపేట: దామోదర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నర్తు రామారావు

కోటబొమ్మాళి: మండలంలోని కమలనాభపురం గ్రామానికి చెందిన కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, సర్పంచ్ ఎస్.ధనలక్ష్మిల కుమార్తె కుమారిశ్రీ ఇటీవల మరణించింది. దీంతో వారి కుటుంబాన్ని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ బుధవారం పరామర్శించారు. ఆయనతో పాటు వైఎస్సార్‌సీపీ నాయకులు గెడ్డవలస నాగభూషణరావు, మొజ్జాడ శ్రీనివాస్, దుంపల మురళి, అలు కల్యాణ్ ఉన్నారు.

నర్తు రామారావు పరామర్శ

సోంపేట: మండలంలోని బేసి రామచంద్రాపురం గ్రామానికి చెందిన ఎంపీటీసీ సభ్యురాలు వాసెట్టి సుజాత భర్త దామోదర్ ఇటీవల మృతి చెందారు. దీంతో ఆ కుటుంబాన్ని ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఛైర్మన్ నర్తు రామారావు బుధవారం పరామర్శించారు. మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయనతోపాటు వైఎస్సార్‌సీపీ నేతలు తడక జోగారావు, ఇప్పిలి కృష్ణారావులు ఉన్నారు.

కంచిలి: మండలంలోని ఎస్ఆర్‌సీపురం గ్రామానికి చెందిన వ్యాపారవేత్త శ్యామ్‌నారాయణ ఇటీవల మృతి చెందారు. దీంతో ఆయన కుటుంబాన్ని నర్తు రామారావు పరామర్శించారు. ఆయనతోపాటు మండల వైఎస్సార్‌సీపీ నేత ఇప్పిలి కృష్ణారావు, గణప సోమేశ్వరరావు తదితరులు ఉన్నారు.

తిరుగు ప్రయాణం



నరసన్నపేట: విశాఖపట్నం వైపు వెళ్లేందుకు కాంప్లెక్స్‌లో వేచి ఉన్న ప్రయాణికులు



ఎల్.ఎన్.పేట: కిక్కిరిసినట్లు ఉన్న ఆర్టీసీ బస్సు

ఎల్.ఎన్.పేట: సంక్రాంతి పండగ ముగిసింది. ప్రభుత్వం ఇచ్చిన సెలవులు పూర్తయ్యాయి. గురువారం నుంచి పాఠశాలలకు వెళ్లాల్సిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సినవారు, స్వంత గ్రామాలకు, అత్తవారి ఊర్లకు వచ్చిన కుటుంబ సభ్యుల తిరుగుప్రయాణమయ్యారు. ఆర్టీసీ బస్సులు, ఆటోలు, ఇతర ప్రయాణ వాహణాల్లో కిక్కిరిసిన ప్రయాణం చేస్తున్నారు. బుధవారం ఉదయం నుంచి చీకటి పడేంత వరకు ప్రయాణికులు రోడ్లు పక్క వేచి ఉన్నా కిక్కిరిసిన ప్రయాణం తప్పలేదు. బస్సులోకి ఎక్కలేని పరిస్థితులు ఏర్పడ్డంతో ఏం చేయాలో తెలియని ప్రయాణికులు ఆటోలను ఆశ్రయిస్తున్నారు. ఆర్టీసీ ఆర్డినరీ బస్సు సర్వీసులు శ్రీకాకుళం నుంచి కొత్తూరు, బత్తిలి రూట్లలో అంతంత మాత్రంగా నడపటంతో ప్రయాణికులు ఇబ్బందిపడ్డారు. వారం రోజుల పాటు ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు నడపాలని కొత్తూరు, హిరమండలం, ఎల్.ఎన్.పేట, సరుబుజ్జిలి మండలాలకు చెందిన పలువురు ప్రయాణీకులు కోరుతున్నారు.

నరసన్నపేట: స్వగ్రామంలో సంక్రాంతి పండగ నిర్వహించుకురని తిరిగి వెళ్తున్న వారితో ఆర్టీసీ కాంప్లెక్స్, బస్సులు కిటకిటలాడాయి. బుధవారం ఉదయం నుంచే రద్దీ కొనసాగింది. ప్రధానంగా శ్రీకాకుళం, విశాఖపట్నం వైపు వెళ్తున్న బస్సుల్లో రద్దీ కనిపించింది.